# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 05 మే 2025


DIGITAL EDITION


## ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పెంపు




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీము (ఎల్ఆర్ఎస్) గడువు పెంపుపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ఫీజుపై ఇస్తున్న 25శాతం రాయితీని మరో నెల రోజుల పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మేరకు పురపాలక శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారుమార్చి నెల నుంచి అమల్లో ఉన్న ఎల్ఆర్ఎస్ గడువును ఇప్పటికే ఒకసారి పెంచారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ గడువు పూర్తికావడంతో.. మళ్లీ మూడురోజులు అదనంగా పెంచిన ప్రభుత్వం.. ప్రస్తుతం నెల రోజులు ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## బియ్యంఅమ్ముకుంటే రేషన్ కార్డ్ కట్!



ప్రజా గొంతుక డెస్క్ సన్న బియ్యాన్ని అక్రమంగా విక్రయించే లబ్ధిదారులపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామంలో 11 రేషన్ కార్డులను రద్దు చేసిన ఘటన ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ అక్రమ విక్రయంలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు

# మావోయిస్టులతో చర్చలు ఉండవ్..

### కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవు. మావోయిస్టులతో ఇక మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్. వారిపై నిషేధం విధించిందికాంగ్రెస్సే.మావోయిస్టులు.. పలు పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. ఇన్‌ఫార్మర్ల పేరుతో గిరిజనులను అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. ఎన్నో గిరిజనుల కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు.తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై తన వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ చెప్పాలి" అని బండి సంజయ్ అన్నారు

## ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ గ్రామీణ దేవాలయాలకు అందించబడుతున్న ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం కింద అర్హత కలిగిన ఆలయాలకు నెలకు రూ.4వేలు నైవేద్యం కోసం, రూ.6వేలు అర్చకునికి గౌరవ భృతి ఇవ్వనున్నట్లు మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు.



## పెరిగిన మెట్రో రైలు ఛార్జీలు

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు షాకింగ్ న్యూస్. త్వరలోనే మెట్రో రైలు ఛార్జీలు పెరకబోతున్నాయి. మే రెండో వారం నుంచి సవరించిన ధరలు అమల్లోకి వచ్చే ఛాన్స్ ఉందని మెట్రో వర్గాలు తెలిపాయి.ఎల్ అండ్ టీ చైర్మన్ ప్రస్తుతం అమెరికాలో పర్యటనలో ఉన్నారు. ఆయన వచ్చిన వెంటనే ఛార్జీలు ఖరారు కానున్నాయి. వీటి ద్వారా వార్షికంగా అదనంగా రూ. 150కోట్ల వరకు రాబట్టుకొనేలా ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ కసరత్తు చేస్తోంది. ఛార్జీలు పెంచబోతున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాసింది.



## కొంచెం ఓపిక పట్టండి..


### మారణహోమం ముందుంది..



ప్రజా గొంతుక డెస్క్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ భారతావని భావిస్తున్న తరుణంలో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.' కొంచెం ఓపిక పట్టండి..భారత్ లోని ప్రజలు కోరుకున్నదే జరుగుతుంది. దేశంపై కన్నెత్తి చూసిన వాళ్లకు గట్టి గుణపాఠం చెబుతాం. అసలైన దాడులు జరిగేందుకు కొంచెం ఓపికతో ప్రజలు ఉండాలి' అని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.దిల్లీలో నిర్వహించిన సంస్కృతి జాగరన్ మహోత్సవ్ సమావేశంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంకోసం సైనికులు ప్రాణాలు అర్పించారు. మన దేశాన్ని రక్షించుకుంటూ వచ్చారు. పెద్దలు, మత పెద్దలు, గురువులు మన ఆధ్యాత్మికతను కాపాడారు. సైనికులు రణభూమిపై పోరాడారు. ఆధ్యాత్మిక గురువులు జీవనభూమిపై పోరాడారు. రక్షణమంత్రిగా అటు సైనికులను, ఇటు ప్రజలను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది. నా దేశంపై దాడికి పాల్పడిన వారికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత కూడా నాదే.

## ముగిసిన టీజీ ఎప్‌సెట్ పరీక్షలు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ టీజీ ఎప్‌సెట్) - 2025 విజయవంతంగా ముగిసింది.



# 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణానికి
# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

## భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని పట్టణంలో పారిశుధ్యం గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంతంపల్లి గ్రామంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు పెన్నులు వితరణ....




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్ బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ సోమరామన్ గౌడ్ చేతుల మీదుగా ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు పెన్నులు వితరణ చేయడం జరిగిందిఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ వేసవికాలంలో సమయాన్ని వృథా చేయకుండా ఎంవీ ఫౌండేషన్ వారు నిర్వహి స్తున్న సమ్మర్ రిమిడియాల్ సెంటర్ ను వెనుకబడిన సామర్థ్యలను అందుకోవడంను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ సోమరామన్ గౌడ్, వాలంటరీ దానయ్య,మొబులైజర్ ప్రేమరాజు యూత్ రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆహ్లాదభరితమైన వాతావరణానికి
## పార్కులుఎంతోఅవసరం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం పరిధి ఉషోదయ కాలనీ ఫేజ్ 2 లో దాదాపు 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వర పార్క్ , సమగ్ర పార్క్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,మల్కాజి గిరి ఎంపీ ఈటెల రాజేందర్,స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆహ్లాదభరితమైన వాతావరణానికి, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, ఉషోదయ కాలనీ ఫేజ్ - 2 అధ్యక్షులు పి. పీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికాంత్, కోశాధికారి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కుమార స్వామి సభ్యులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐకేపి సేంటర్ లో వడ్లను
## పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ ఛైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం లోని మల్కాపూరం నాగారం అల్లాపురం ఏనుగంటి తండా గ్రామలలో ఐకేపీ సెంటర్ లో వడ్లను పరిశీలించిన ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య. అక్కడ రైతుల తో మాట్లాడారు 2,3రోజులు వర్ష సూచన ఉన్నందు వలన రైతులు జాగ్రత్తగా ఉండాలని అలాగే కాంట లలో ఎలాంటి లోపాలు లేకుండా రైతులను మోసం చేయవద్దని అలాగే కొన్ని సూచనలు చెప్పారు 1.తుకాలు 41 కేజీ లు పెట్టాలి.2.తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలి3.మ్యాచర్ 16నుండి 17 వరకు రావాలి4.రైతులు కొనుగోలు చేసే మహిళలకు కృష్ణ సంఘానికి సహకరించాలీ5.వర్షం వచ్చే సూచనలు వున్నాయి కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలి6.ఎ ధాన్యానికైనా 2320 ప్రభుత్వం సహకరిస్తుంది7.రైతులు మధ్య తరగతి దలారులకు అమ్మకూడదు. అని రైతులకు అధికారుల కు ఎ ఎమ్ సి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి.డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్ లు ఎండి గౌస్ ఖాన్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్ గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు చందు తదితరులు పాల్గొన్నారు



## కామారెడ్డి లో క్రికెట్
## సమ్మర్ క్యాంపు ప్రారంభం.

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. క్రికెట్ అకాడమీ ఆద్వర్యంలో పట్టణ కేంద్రంలో శబ్దిపూర్ రోడ్ లో గల చర్చ్ ముందర క్రికెట్ అకాడమీ మరియు సమ్మర్ క్యాంపు ప్రారంభించడం జరిగినది. ఈ అకాడమీ లో 8 నుండి 18 సంవత్సరాల బాల, బాలికలు ఉపయోగించుకోవడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో క్రికెట్ కోచింగ్ మరియు ప్రాక్టీస్ కోసం (4) రకాల పిచ్ లను తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాని %అస్త్రశీం% జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సివిల్ సర్వీసెస్ క్రికెట్ ఆటగాళ్లు మాజి కెప్టెన్ బాలాజీ గారు, మాజీ కెప్టెన్ దేవెంధర్ నవీన్ టీ ఎన్ జి ఓ సెక్రటరీ నాగరాజు సహా అధ్యక్షులు చక్రధర్, కోశాధికారి దేవరాజు,టీ. ఎన్. జి. ఓ.ఎల్లారెడ్డి అధ్యక్షులు మహిపాల్ మరియు శ్రీనివాస్ రెడ్డి. దీక్షిత్, రోహిత్, నవీన్, రాహుల్, మనోహర్, పవన్, తదితరులు పాల్గొన్నారని నిర్వహుకులు చందు రెడ్డి తెలియ చేసారు.

## నేటి నుండి శ్రీ శేషదాసుల
## ఆరాధన ఉత్సవాలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో వెలసిన శ్రీ శేషదాసుల 140 వ ఆరాధన ఉత్సవాలు ఈనెల 4, 5, 6 తేదీలలో జరగనున్నవని శేషదాసుల వంశీస్థులు ధీరేంద్ర దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 4 తేదీన పంచామృతభిషేకం,శ్రీ ధన్వంతరి హోమం, పండితులచే ప్రవచనములు, తీర్థ ప్రసాదములు,భజన మండలి వారిచే భజన కార్యక్రమం,దాసవాణి కార్యక్రమం, 5వ తేదీన పంచామృతభిషేకం,పవమాన హోమం, రథోత్సవం భజనచే వివిధ భజన మండలి వారిచే, పండితులచే ప్రవచనములు, దాసవాణి కార్యక్ర మం,6వ తేదీన పంచామృత అభిషేకం, శ్రీ సత్యనారాయణ పూజ, భజన కార్యక్ర మం, పండితులచే ప్రవ చనం, తీర్థ ప్రసాదములు జరుగుతాయి.

## కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా
## శ్రీ భగీరథ మహర్షి జయంతి.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , అడిషనల్ కలెక్టర్ విక్టర్ ,అడిషనల్ కలెక్టర్ భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తరువాత సాగర ఉప్పర నాయకులు మాట్లాడుతూ భగీరథ మహర్షి గొప్ప యోగి అని ప్రజల సంక్షేమం కోసం దివి నుండి గంగ ను భువి కి తీసుకురావడం జరిగిందని తెలియ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం జరిగినది. అడిషనల్ కలెక్టరు మాట్లాడుతూ భగీరథ మహర్షి బహుజనుల కోసం యాగం చేసి ఎంతో కష్టపడి గంగను దివి నుండి భువి కి తీసుకు వచ్చి ప్రజల దాహార్తి తీర్చిన మహాముని అని పేర్కొన్నారు. మరియు వారు చూపిన బాటలో అందరూ నడవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు శ్రీ విక్టర్ మరియు బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య గారు,అసిస్టెంట్ బి సి వెల్ఫేర్ ఆఫీసర్. చక్రధర్ ,స సగర ఉప్పర సంఘం జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బంజేపల్లివార్ హన్మాండ్లు.. మధు నరేష్ గారు బీసీ నాయకుడు. హన్మాండ్లు వసతి గృహ సంక్షేమ అధికారులు నరేష్, పవన్, రాజేశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సోదరులు కృషి
## జెవెల్స్ ప్రారంభోత్సవం




ప్రజాగొంతుక /హైదరాబాద్ /మే /4రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కేపీహెచ్బీ కాలనీలో ఆదివారం కృషి జెవెల్స్ కు ప్రారంభోత్సవం చేశారు.వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జంగిలి వెంకట్ ల కుమారుడు రిశ్వంత్ తన సన్నిహితుడు రామకృష్ణతో కలిసి ఈ జెవెల్స్ షాప్ నెలకొల్పారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై తన అన్నలు కిషన్, దేవేందర్,స్వామిజీతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలో పాల్గొని రిబ్బన్ కత్తిరించి దీనిని ప్రారంభించి, రిశ్వంత్,ఆయన తల్లిదండ్రులు వెంకట్-సునీతలకు శుభాకాంక్షలు తెలిపి తమ ఆశీస్సులు అందజేశారు.



# దరువు అంజన్నకు గద్దర్ ఐకాన్ 2024 అవార్డు ప్రదానం



ప్రజా గొంతుక గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాడని అతని బ్రతుకంతా ప్రజలతోనే గడిపాడని దళిత బహుజన వాడల్లో వెలుగైనాడని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో భాస్కర ఆడిటోరియంలో జరిగిన గద్దర్ ఐకాన్ అవార్డ్స్ 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు మీద గద్దర్ అవార్డులు ఇస్తుందని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం మా నాన్న త్యాగాలను గుర్తించి గద్దర్ అవార్డుల పేరున గొప్ప కార్యక్రమం చేపట్టడం హర్షినియమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందని అన్నారు, టూరిజం శాఖ చైర్మన్ పటోళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు మరువలేవని ఆయన పేరుమీద అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థను అభినందించారు , ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఇంతమంది కళాకారులను గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు, టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ కళాకారుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి వారిలో నిగూఢమైనటువంటి కళను వెలికి తీసే ప్రయత్నం చేస్తుందని వారి సేవలు అభినందనీయమన్నారు. సభకు వేణుగోపాల చారి అధ్యక్షత వహించారు, సీ ఎల్ యాదగిరి, చైతన్య పాటశాలల చైర్మన్ శివరాత్రి యాదగిరి, వీర భోగ వసంత రాయులు అతిథులుగా పాల్గొన్నారు, ఇందులో భాగంగా ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన అరుణ అశోక్ దంపతులను ముఖ్య అతిథులు శాలువా కప్పి సత్కరించారు, అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన త్యాగాన్ని గుర్తించి గద్దర్ ఐకాన్ అవార్డు 2024 కు ఎంపిక చేసిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ అరుణ గారిని పేరుపేరునా అభినందించారు, గద్దర్ అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు అలరించాయి.

# చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రావడం అభినందనీయం..






ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్బిబిపేట్ మండల కేంద్రంలో ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త 53 వ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి దుద్దెల శ్రీనివాస్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తన జన్మదినానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా ఇప్పటివరకు 3 వేల యూనిట్ల రక్తాన్ని చిన్నారుల కోసం అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారుల ప్రాణాల కాపాడడం కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారుఈ సందర్భంగా జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ దుద్దెల శ్రీనివాస్,ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని ఏడు వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె,మట్టలను అందజేసిన గొప్ప మానవతావాది,అని వాసవి క్లబ్ బీబీపేట్ కు ఐదు కూలర్ల ను తన జన్మదినం సందర్భంగా అందజేస్తానని పేర్కొనడం వారికి ఉన్న సామాజిక సేవా దృక్పథానికి నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ఉప్పల పౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగించాలని ఆకాంక్షించారుఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలను అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి ఉప్పల సాయినాథ్,కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం,మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్,అంతర్జాతీయ వాసవి క్లబ్ కోఆర్డినేటర్ బాశెట్టి నాగేశ్వర్, బచ్చు చంద్రశేఖర్,పబ్బు యాదగిరి, రెడ్ శెట్టి వెంకటేశం లు పాల్గొనడం జరిగింది.

# పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన జిల్లా కలెక్టర్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు.శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బూర్గంపాడు మండలం బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా జల్ స%శీ%చెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు.పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు.కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు.భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు,గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు.ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిధిలాల వ్యర్థాలు చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా,పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా,పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు రెండు తరగతి గదులు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావును.ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు,పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల,జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని పి.హెచ్.సి సెంటర్,నాగినేని ప్రోలు లోని హై స్కూల్ అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు.అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు.సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి.ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి...

## పేదల ప్రాణాలకు పునర్జన్మ



షాద్‌నగర్, మే 4 (, ప్రజా గొంతుక):పేదల ప్రాణాలకు విలువ పెరుగుతున్న ఈ రోజుల్లో, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయనిధి పథకం బాధిత కుటుంబాలకు నయం లేని గాయానికి ఔషధంగా మారుతోందని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ స్పష్టం చేశారు.కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామానికి చెందిన బండ వెంకటమ్మకు మంజూరైన రూ.33,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె కుమారుడు శివతేజకు ఆదివారం స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ,"వైద్య చికిత్సకు నిధుల కొరతతో నిస్సహాయత ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ఇది జీవన రేఖ. పార్టీ గుర్తులకు అతీతంగా, కేవలం అర్హత ఆధారంగా ప్రభుత్వం సహాయ నిధులు అందిస్తున్న తీరుకు అభినందనలు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల రేవంత్ రెడ్డికి పేదల తరఫున కృతజ్ఞతలు," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఖాజా పాషా, నాయకులు దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, బడక్క మల్లయ్య, రాజేందర్, రామకృష్ణ, బద్దు నాయక్, కోడూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి.



ప్రజా గొంతుక/షాద్ నగర్తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది వికలాంగులు న్యాయహక్కుల కోసం పోరాడుతున్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్రస్థాయి పిలుపు మేరకు మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి చేపట్టనున్నట్లు రంగారెడ్డి జిల్లా వికలాంగుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ 10లోపే ఉండేలా మార్చాలని, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణలో 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులుండగా, కేవలం 4,90,044 మందికే పెన్షన్లు లభిస్తున్నాయి. ఆర్పిడబ్ల్యుడి చట్టం (2016), మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ (2017) అమలులో విఫలమవుతున్నట్టు వేదిక పేర్కొంది.వికలాంగులపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, మహిళా వికలాంగుల రక్షణపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మోటారైజ్డ్ వాహనాలు, పరికరాల పంపిణీ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు.ప్రతి మండలంలో భవిత్ సెంటర్లు ఏర్పాటు చేసి, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్ హెచ్ సి సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తీవ్ర వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ రూ.25,000 ఇవ్వాలని వేదిక డిమాండ్ చేసింది.వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# దళిత రత్న అవార్డు అందుకున్న సందీప్ భూషణ్

మేడ్చల్ నియోజకవర్గం 4 మే 20 25 ప్రజా గొంతుక ప్రతినిధి లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవనంలో షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం జాతీయ నాయకులు రాజు వస్తాది ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా రాజు వస్తాది మాట్లాడుతూ దళిత నాయకులు అందర్నీ ఐక్యత చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తదుపరి ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల పరిరక్షణ హక్కుల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డును రాజు వస్తాది చేతుల మీదుగా సందీప్ భూషణ్ కు అందజేయడం జరిగినది . ఈ సందర్భంగా సందీప్ భూషణ్ మాట్లాడుతూ ఈ అవార్డు అందజేసిన రాజు వస్తదికి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఇకనుండి నా సేవా కార్యక్రమాలు మరింత పెంచే విధంగా నాకు ఈ అవార్డు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా షెడ్యూల్ కులాల పరిరక్షణ హక్కుల సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ,సత్యనారాయణ, సుధాకర్ మాస దామోదర్, భాస్కర్ రాంబాబు, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## కొత్తూరు కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్/మే 04(ప్రజా గొంతుక)కొత్తూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ అనారోగ్యంతో శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్,వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"సుదర్శన్ గౌడ్ పార్టీకి నిరంతర సేవలందించిన ఒక నిబద్ధతగల నాయకుడు. ఆయన త్వరగా కోలుకొని మళ్లీ తన సేవలతో పార్టీని ముందుకు నడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. పార్టీ ఆయనతో నిలబడివుంటుంది," అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహులు, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సుదర్శన్ గౌడ్ ఆరోగ్యం త్వరితగతిన కోలుకోవాలని నేతలు ఆకాంక్షించారు.



## శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి నిత్య అన్నదాన కార్యక్రమం,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిది మే 4 (ప్రజా గొంతుక ):మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ జన్మదిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ త్యాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సందర్భంగా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమా సాయిబాబా,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, అసెంబ్లి కి పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి,బిజెపి నాయకులు కృష్ణం రాజు ,రఘు గౌడు,అనిల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి,శ్రీనివాసులు, శ్రీపాద రెడ్డి,నాగప్ప ,పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ పీఏసీఎస్ చైర్మన్ అర్జుల సుధాకర్ రెడ్డి...



తరిగొప్పులమండలం 4 మే 2025తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి జొన్న గోని కిష్టయ్య గౌడ్ కుమారుడి వివాహ వేడుకలు హైదరాబాదులోని వైఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని అక్షంతలు వేసి ఆశీర్వదించిన పిఏసిఎస్ మాజీ చైర్మన్ అర్జుల సుధాకర్ రెడ్డితో పాటు అర్జుల సంపత్ రెడ్డి, బిరెడ్డి జార్జిరెడ్డి, ఇర్రి మల్లారెడ్డి, వేమల్ల సత్యనారాయణ రెడ్డి, తాళ్లపల్లి పోషయ్య ఆశీర్వదించారు.



## తొత్తినోనీదొడ్డి గ్రామంలో దేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట

జోగులాం బగద్వాల జిల్లాప్రతి నిధిమే 4(ప్రజా గొంతుక):బి ఆర్ యస్ వి కురువ పల్లయ్యరాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,నేడు అలంపూర్ నియోజకవర్గ అయిజ మండలంలోని తొత్తినోనీదొడ్డి గ్రామంలో జరిగిన దేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట కు హాజరై అమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణఈ సందర్భంగా కమిటీ వారు టీటి దొడ్డి మాజీ సర్పంచ్ డాక్టర్ శివ కుమార్ శాలువా తో సన్మానంనిచ్చారు.

# రైతు కళ్ళలో ఆనందమే షబ్బీర్ అలీ లక్ష్యం



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి/బీబీపేట్,మే 4, జిల్లా ప్రజలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం ఇరిగేషన్,ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సమీక్ష సమావేశం నిర్వహించడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం ) 20,21,22 ప్యాకేజీ ద్వారా జిల్లాలో సాగు నీరు అందించేందుకు చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేయడం యావత్ రైతాంగం కళ్ళల్లో ఆనందం కలిగించే అంశమన్నారు. కామారెడ్డి జిల్లా రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన పనులు గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 20,21,22 ప్యాకేజీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తయితే షబ్బీర్ అలీకీ,కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని నిధులు కేటాయించలేదన్నారు.జిల్లాకు చెందిన రైతులకు శాశ్వతంగా సాగు నీటి పరిష్కారం చూపిస్తానని రైతుల కుటుంబాల్లో ఆనందం చూడాల్సిందేనని పట్టుబట్టి జిల్లా రైతాంగం పై మక్కువతో ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇరిగేషన్, అర్థిక శాఖల మంత్రుల సహకారంతో భూసేకరణ , తదితర బిల్లుల చెల్లింపు కోసం 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించి రైతంగానికి తీపి కబురు అందించారన్నారు. ఎత్తిపోతల పథకం పై రైతుల ఆశలు చిగురిస్తున్నాయని జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని ఆ ఘనత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకే దక్కుతుందన్నారు. జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం ఎస్పీ కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నియోజకవర్గాల వారిగా సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో నీటి పారుదల ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయనిపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి ఎత్తిపోతల పథకంలో మునుగోడు దేవరకొండ నియోజకవర్గం లోని మూడున్నర లక్షల ఆయకట్టుకు నీరు ఇచ్చే ప్రాజెక్టులకు గత ప్రభుత్వాలు ఎక్కడినుండి నీటి తీసుకురావాలనేది నిర్ణయించలేదు.కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి డైరెక్ట్ గా నీటిని తీసుకునే విధంగా నిధులు మంజూరు చేసి టెండర్లను పిలిచి పనులను మొదలుపెట్టినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు నీటి లభ్యత వనరులు లేవు. నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీరివ్వాలని కోరారు.బ్రాహ్మణవెళ్ళేంల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని కిస్టాపురం వరకు లెఫ్ట్ మెయిన్ కెనాల్ ని విస్తరించి మునుగోడు మండలంలోని అన్ని చెరువులను నింపే విధంగా నీటిని అందించాలని కోరుతున్నాను మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 501 ట్యాంకులు ఉన్నాయి,ఆ గొలుసుగట్టు చెరువులకు ఫీడర్ చానల్స్ సరిగా లేవు, చెరువుల్లో పూడిక నిండిపోయింది. 111 రోడ్లు కేటాయించి మునుగోడు నియోజకవర్గంలో ఉన్న చెరువులను పునరుద్ధరించాలి ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం.ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎక్కువ నిధులు కేటాయించి మునుగోడు నియోజకవర్గానికి న్యాయం చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కోరారు.

# ఎంపీ వద్దిరాజు ఓబీసీ డిమాండ్




ప్రజా గొంతుక /హైదరాబాద్ /మే/ 4అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి, అణిచివేతకు గురవుతున్న ఓబీసీలకు చట్టసభలలో రిజర్వేషన్స్ కల్పించే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటుగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తమ బీఆర్ఎస్ స్వాగతిస్తున్నదని చెప్పారు.కులగణనతో మాత్రమే సరిపెట్టకుండా,వాటి జనసంఖ్య దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్స్ కూడా అమలుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఓబీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి అమలుపర్చడానికి ఈ కులగణన దోహదపడుతుందని,అందుకు ఇది సరైన సమయమని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ గచ్చిబౌలి యశోదా ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఏర్పాటు చేసిన కాపు ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వేలో బాగా తొండి (తప్పులు)జరిగిందని మున్నూరుకాపు,ఇతర బీసీ కులాల జనాభాను 50లక్షల వరకు తక్కువ చేసి చూపడం జరిగిందని, దీనిని తాము తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ సినిమా రంగంతో పాటుగా రాజకీయంగా కూడా బాగా ఎదగడం సంతోషకరమన్నారు.ప్రాంతాలు వేరైనా కూడా కాపు,తెలగ, తూర్పు కాపు,బలిజ,ఒంటరి,మున్నూరుకాపులంతా ఒక్కటేనని,మనమందరం ఇదేవిధంగా సంఘటితంగా ముందుకు సాగితే ఇరు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా మరింత బలపడొచ్చని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మన సామాజిక వర్గానికి చెందిన వివిధ పేర్లతో పిలువబడుతున్న వారు పలు రాష్ట్రాలలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,పార్లమెంట్ సభ్యులలో సుమారు 200 వరకు ఉండొచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్ రావు తదితర కాపు ప్రముఖులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి కోరడంతో ఈ పక్కనే ఉన్న విలువైన 7 ఎకరాలను కేటాయించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కాపు,మున్నూరుకాపు,తెలగ, తూర్పు కాపు, బలిజ,ఒంటరి కులాల వారికి 6,000 రాయితీ కార్డులను యశోదా ఆస్పత్రి యాజమాన్యం అందిస్తుండడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మన్ రవీందర్ రావు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం

ప్రజా గొంతుక మే 5 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామికి పూజలు ఉపవాస దీక్షలతో కన్నుల పండుగగా తొమ్మిది రోజుల వేడుకలునియమ, నిష్టలతో, భక్తి భావంతో భక్తుల కోలాహలం గొల్లగూడెం నసర్లబాయితండా ఆంజనేయ స్వామికి భక్తుల నీరాజనం దేవరకొండ....... దేవరకొండ పట్టణంలోని గొల్లగూడెం, నసర్లబాయి తండా వద్ద గల పురాతన దేవాలయమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయ పెద్దలు, నేనావత్ సేవ్య నాయక్, అర్చకులు గంటసాల సుబ్రహ్మణ్య శర్మ, పురోహితులు, ఆలయ నిర్వాహకులు, స్థానికుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు భక్తులు ఉపవాస దీక్షలతో, నియమనిష్ఠలతో, భక్తి భావంతో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మొదటగా గణపతి పూజ, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించిన పూజా కైంకర్యాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య చేపట్టారు. క్రేన్ సహాయంతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించగా భక్తులు నవధాన్యాలు, పసుపు కుంకుమలు కొబ్బరికాయలతో విశేష పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంతో పురాతనమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు నేనావత్ సేవ్యా నాయక్ తెలిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి, పూజా కార్యక్రమానికి సహకరించిన స్థానికులకు, నిర్వాహకులకు, భక్తులకు, ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేనావత్ సేవ్యానాయక్, నేనావత్ బాల్య నాయక్, ఇస్లావత్ లక్ష్మ, ఇస్లావత్ శంకర్, ఆంగోత్ రవి, నేనావత్ రమేష్, సభావత్ బాలాజీ, బత్తుల సాలయ్య, బత్తుల తిరుపతయ్య, నల్లగాసు లక్ష్మయ్య, బత్తుల ఆంజనేయులు, బత్తుల చిన్న అంజియాదవ్, నల్లగాసు అంజయ్య, నల్లగాసు రాజు, నోముల ఆంజనేయులు, రాంబాబు, రమేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాస శేఖర్ ఆధ్వర్యంలో ఉప్పల్ అప్పిగూడా డివిజన్ అధ్యక్షులు నియామక కార్యక్రమం

ముఖ్యఅతిథిగా రాజు వస్తాదు ఉప్పల్ నియోజకవర్గం
4 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈరోజు లోవర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవనంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస ఆధ్వర్యంలో కార్యక్రమం ఉప్పల్ హబ్సిగూడ కార్యకర్తల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు శ్రీ రాజు వస్తాది ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఉప్పల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షునిగా కట్ట భాస్కరరావు, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రాంబాబు నియమిస్తూ వీళ్ళందరికీ రాజు వస్తాదు చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నవీన్, సుమన్, సత్యనారాయణ ,సందీప్ భూషణ్ ,భాస్కర్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గా దాసి శ్రావణ్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 04 :హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో దాసి శ్రావణ్ కుమార్ ను బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించారు ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల సోషల్ మీడియా ఇన్చార్జి గా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి మాజీ జెడ్పి ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి కి మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డికి, మెతుకు తిరుపతి రెడ్డికి,రామ్ శెట్టి లక్ష్మారెడ్డి కి, మాజీ ఎంపిటిసి లకు, మాజీ సర్పంచ్ లకు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులకు, గ్రామశాఖ అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శిలకు,నాయకులకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోశాలకు ప్రశుగ్రాసం విరాళం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 4 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామములోని శ్రీ వేణుగోపాల స్వామి గోశాలలో గ్రాసము కొరత ఉండడం ఇంతకుముందే గ్రాసము తగలబడిపోవడం వలన ఇబ్బందులు ఏర్పడినవి తూప్రాన్ వాస్తవ్యులు శ్రీ%ఆ% శ్రీమతి గంప సిద్ధిరాములు సుజాత దంపతులు విషయము తెలుసుకొని ప్రతి పంటకు దాతగా ఇచ్చే గ్రాసము సరిపోదని తలచి ఈసారి నాలుగు వందల మోపులు సుమారు 40 వేల రూపాయల విలువగల గ్రాసం మా గోశాల కి పంపించడం జరిగింది.వారి ఉదార స్వభావానికి గోశాల నిర్వాహకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా అభినందిస్తూ వారి బియ్యం వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని వారిని ఆ గోమాతలు ఆశీర్వదించాలని మా కమిటీ ద్వారా కోరుకోవడం జరిగింది.

## నిరుపేద వృద్ధురాలు కు 'గూడు' నిచ్చిన "లంకా"



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఏవూరు... నీదంటే... వున్నారు.. నాదంటావు యాడా నీ ఇల్లు అంటే.... చెట్టు నీడన ఉందంటావు..... తిన్నావా ఓ అమ్మ..? అంటే గుడ్లు నీళ్లు గుక్కు తుంటావు... అని ఓ అభ్యుదయకవి వ్రాసిన మాటలు మనకు గుర్తుకు వస్తాయి... సరిగ్గా అదే కోవకు చెందిన ఓ దీర్ఘకాలిక నిరుపేదవృద్ధురాలు జీవన చిత్రంపై స్ప%శీ%దించిన సంఘ సేవకులు ఆపద్బాంధవులు మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంనకు చెందిన కంచేటి నారాయణమ్మ (65/)భర్త వెంకటేశ్వర్లు (లేట్ ) గతంలో లారీ డ్రైవర్ గా పని చేసి ఆరోగ్యం బాగా లేక చనిపోయారు. ఒక కుమారుడు ఒక కూతురు ఉండగా కూతురుకు వివాహం చేసి అత్త గారింటికి పంపించి నారు. కుమారుడు అబ్బయ్య 38 సంవత్సరాలు. ఇతనికి కూడ మతిస్థిమితం లేక త్రాగుడుకు బానిసై ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినాడు. ఈమె జీవన స్థితిగతులు పేదరిక పరిస్థితులు గతంలో ఒక ప్రధాన పత్రిక విలేకరిమీడియా మిత్రుడు పేదరికం -బ్రతుకు దయనీయం అనే మానవీయ కోణంలో శీర్షిక ముద్రించగా ఆ వార్త కథనానికి ముందుగా స్పందించిన ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్షకులు లంకా కొండయ్య నారాయణమ్మ గృహనికి వెళ్లి స్థితి గతులు తెలుసుకొనిమధిర పట్టణంనకు చెందిన మధిర ప్రభుత్వం జూనియర్ కళాశాల(1983-1984)పూర్వ విద్యర్థులు బ్యాచ్ ప్రముఖులు కాకతీయ కమ్మ జనసంఘ%శీ% సభ్యులు రైతు కూటింభికులు కళాబిమాని గడ్డం శ్రీనివాసరావు మిత్ర బృందం దేవరపల్లి నాగేశ్వరరావు, జె ఇ టెలికామ్ డిపార్ట్మెంట్ ఉద్యోగి ఆరోగ్యశాఖ సీనియర్ హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ చింతల వెంకటరమణ కె సీతా రాములు, మిత్రులు కోటిరెడ్డి తదితర మిత్రుల ఆర్ధిక సహాయంతో కొండయ్య కొంత సహాయం చేసి గూడు సరిగ్గా లేని నారాయణమ్మకు రేకులు షెడ్ నిర్మించి మానవత్వము చాటుకున్నారు. నిత్యావసర సరుకుల వితరణహెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ మిత్ర బృందం నాటి డిసిసిబి సీఇఓ అత్తులూరి మధులిక వారి సంఘ సభ్యులు ఒక రెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు వితరణ చేయడం జరిగింది.విశ్రాంత ఉపాధ్యాయులు దండముడి సత్యనారాయణ దెందుకూరు హైస్కూల్ ఉపాధ్యాయులు (విశ్రాంత ) ఒకరు కొండయ్య సలహా మేరకు ఆర్థికంగా సహాయం చేసి ఆ వృద్ధురాలును మానవతా దృక్పధంతో ఆదుకున్నారు. అదే విధంగా కొండయ్య తరుచు ఆమెకు ఏదోక విధంగా సరుకులు, బియ్యం, బట్టలు దయార్ద్ర హృదయులచేత సహాయం అందిస్తున్నారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం - గడ్డం శ్రీనివాస రావుసంఘ సేవకులు లంకా కొండయ్య ద్వారా తెలుసు కున్న కంచేటి నారాయణమ్మ దీన పరిస్థితి చూసి హృదయ %శీ% చలించి మా మిత్రబృందం (పూర్వ విద్య ర్థులు ) కొంతమంది కలిసి రేకుల షెడ్ కు కావలిసిన సామానులు ఇప్పించి కొండయ్య ద్వారా ఇంటి నిర్మాణం జరిగిందని ఇలాంటి సేవలు ప్రతి ఒక్కరు చేసి మానవత్వం చాటు కోవాలి అని గడ్డ%శీ% శ్రీనివాస రావు తెలిపినారు.

## శివంపేట మండల అధ్యక్షుని రేసులో తిరుపతి రాథోడ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 04: మెదక్ జిల్లా. కాంగ్రెస్ పార్టీ శివంపేట మండల సభ్యత సమావేశంలో భాగంగా నర్సాపూర్ లో జరిగిన సమావేశం భాగంగా శివంపేట్ మండలానికి సంబంధించిన సీనియర్ నాయకుడు అయిన తిరుపతి రాథోడ్ మండల అధ్యక్షునిగా ఎన్నిక కోసం నామినేషన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ టిపిసిసి ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మరియు డిసిసి అధ్యక్షులు అయిన ఆంజనేయులు గౌడ్ మరియు ఫిష్ చైర్మన్ రాష్ట్ర నాయకులు మెట్టు సాయి అన్న ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది 2014 నుంచి ప్రస్తుతం 2025 వరకు కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పనిచేస్తున్న నాకు ఈ పార్టీ అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి.

## తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల

మేడిపల్లి మండలం 4 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

హైదరాబాద్: తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి ఫేజ్: మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు. రెండో ఫేజ్: మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు. మూడో ఫేజ్: జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం.



## జన్మదినం సందర్భంగా పుస్తె మట్టెలు బహూకరణ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 04:




మెదక్ జిల్లా.నర్సాపూర్ మండలం,చిన్న చింతకుంట గ్రామానికి చెందిన జనుముల సుజాత %ఆ%మల్లేష్ దంపతుల కూతురు లావణ్య (మౌనిక )వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత హిందూ బిసి మహాసభ ప్రధాన కార్యదర్శి బండారి గంగాధర్. జన్మదినం సందర్భంగా పుస్తె మెట్టలు బహూకరించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ జనుముల నెల్లూరు,భూమయ్య, జనుముల గణేష్,జనుముల చంద్రయ్య దుర్గయ్య ఆంజనేయులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ధూపదీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి 4 మే 2025

, హైదరాబాద్: ధూపదీప నైవేద్య పథకానికి రాష్ట్ర దేవాదాయశాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన దేవాలయాలకు నెలకు రూ.4 వేలు, అర్చకుడికి గౌరవ భృతి కింద నెలకు రూ.6 వేలను ఈ పథకం కింద చెల్లించనుంది. ఈ పథకం కోసం దరఖాస్తులను పూర్తిచేసి ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో మే 24వ తేదీలోపు సమర్పించాలని ఆ శాఖ స్పష్టం చేసింది. దరఖాస్తులను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించినది





# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని 2004 05 విద్యా సంవత్సరానికి గాను మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారంఒకేచోటకలుసుకున్నారు.మల్దకల్ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఆవరణలోజరిగిన పూర్వ విద్యార్థు ల సమ్మేళనం కార్యక్రమం ఆనందో త్సాహాల మధ్య జరుపుకున్నారు. వారికి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానం చేశారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శించుకుని అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు కోదండరామిరెడ్డి రిటైర్డ్ ఎంఏఓ మేరమ్మ వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, వనజ, సరోజ,భాస్కర్ పాపన్న తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ చింతరేవుల ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న....

జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,
శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత శ్రీ.బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం చింతరెవుల శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని స్వామి వారికి 100 తులాల వెండి బహుకరించిన ప్రతెక్య పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులులి ప్రతెక్య పూజలు నిర్వహించి ఈ సంవత్సరం రైతులకు సమృద్ధిగా పంటలు పండాలి అని ఆ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి అని కోరుకున్నారు.ఆలయ కమిటీ అర్చకులు ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు మీ కుటుంబపై ఎల్లపుడూ ఉండాలి కోరుకున్నారు శాలువాతో సన్మానించి చిత్రపటం అందజేశారు.



# పదవ తరగతిలో ప్రతిభ చాటిన లింగంపల్లి నారాయణాయ విద్యార్థులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 04 (ప్రజాగొంతుక) : నారాయణ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. లింగంపల్లి నారాయణ పాఠశాల అసాధారమైన ప్రతిభ చాటి విజయాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గణపతి పట్నాయక్ మాట్లాడుతూ తమ విద్యార్ధి అక్షయ రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంక్ సాధించిదని అన్నారు. అంతేకాకుండా 114 విద్యార్థులు 550 కి పైగా మార్క్ లను సాధించారని, అదేవిధంగా 160 పైగా 500 కి పైగా మార్కులను సాధించారని అన్నారు.అనంతరం ఎజిఎం వేణుగోపాల్ ఆధ్వర్యంలో విద్యారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఆర్ అండ్ హెడ్ శ్రీలక్ష్మి,కోఆర్డినేట్ బాలకృష్ణ , డీన్ లు వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ మహాసభను విజయవంతం చేయాలి

చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి లక్ష్మీ ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కరపత్రం ఆవిష్కరణ ప్రజా గొంతుక న్యూస్,(మే4) సూర్యాపేట:



ఈనెల 28న హైదరాబాద్ లో జరిగే ఛలో చాకలి ఎస్సీ సాధన సమితి ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ ను విజయవంతం చేయాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చాకలి శ్రీలక్ష్మి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఇందిరా పార్కులో ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కరపత్రాన్ని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చుటకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని అన్నారు. చాకలి బందు పథకాన్ని ప్రవేశపెట్టి కుటుంబానికి 10 లక్షల రూపాయలు, హైదరాబాదులో ఐదు ఎకరముల స్థలము లో చాకలి ఐలమ్మ భవనం, విద్యార్థిని, విద్యార్థులకు వేరువేరు హాస్టల్ భవనాలు, 10 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాకలి వృత్తిదారులు బట్టలు ఉతుకుతూ చెరువులు ఇతర నీటి వనరులో ప్రమాదవశాత్తు పడి చనిపోయిన వారిని కార్మిక చట్టం వర్తింపజేసి 5 లక్షల ఎక్స్ గ్రెసియా ఇవ్వాలని తెలిపారు. ఏడు సంవత్సరాల చారిత్రాత్మక ఘట్టంలో ఏ రాజకీయ నాయకులు, ఎవరు చేయని విధంగా 7000 కిలోమీటర్లు పల్లెలు, పట్టణాలు తిరిగి అవగాహన ప్రతి చాకలి కుటుంబాలకు అవగాహన కల్పించామని తెలిపారు. 2016 డిసెంబర్ 20 లో చాకలి వాళ్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నారని తెలిపారు. 2023 ముందు రాహుల్ గాంధీ సాకలి వాళ్ళని ఎస్సీ జాబితాలో చేర్చాలని చెప్పారని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి తో మాట్లాడి చాకలి వాళ్లను ఎస్సీల చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరాడి స్వతంత్రం తెచ్చుకున్నామని, ఎస్సీ వర్గీకరణ జరిగిందని, అదే పోరాట స్ఫూర్తితో చాకలి వాళ్లను ఎస్సీలో చేర్చేంతవరకు పోరాడుతామని తెలిపారు.చాకలి వాళ్లను ఎస్సీలో చేర్చేంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈనెల 28వ తేదీన హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే చాకలి ఎస్సీ సాధన సమితి బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, హెచ్ఎం తిరుమలగిరి దామర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు భూతరాజు ఉపేందర్, జిల్లా నాయకులు కస్పరాజు రమేష్, దామర్ల లక్ష్మయ్య, ఏనుగంటి లింగయ్య, రాచకొండ శివ, భూతరాజు సాయి శశాంక్, భూతరాజు శైలజ, రాచకొండ దుర్గ, రాచకొండ గీత, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని వారు చదువుకున్న జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కొయ్యాల గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 17 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు చంద్రమౌళి, హనుమంతు ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమోంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఎన్ నాగేశ్వరావు
ప్రజా గొంతుక మే 4 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి:ములకలపల్లి మండలం కమలాపురం గ్రామంలో ఆదివారం ఉదయం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం అయిన అఖిలభారత ఐక్య రైతు సంఘ డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు పరిశీలించడం జరిగింది.పరిశీలించిన సందర్భంగా నకిరేకంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలను మద్దతు ధర తో సకాలంలో కొనక పోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.రైతు రాజ్యం,రైతు ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలను,రైతులను పట్టించుకోవడం లేదని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని నమ్మబలికిన ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని,పాలకులు రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం దారుణం అని అన్నారు.అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర తో కొనుగోలు చేయాలని,తేమ శాతం,ఇతర షరతులు లేకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామానికి ధాన్యం గోడౌన్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సవల్ల శివ రైతులు నకిరెకంటీ ప్రసాద్,కుక్కమూడి రాములు,బైటి భద్రయ్య, నరేందర్ వ రియు కొట్టే బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో నిర్వహించే 'నీట్ యూజీ-2025' పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది..

జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు,-3 కేంద్రంలో నీట్ పరీక్ష నిర్వహణ,
పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పి.నీట్ పరీక్షకు 1,005 మంది హాజరు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక ):



ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రా నిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,029 మందిలో 1,005 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు,24 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 03 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్,ప్రిన్సిపాల్స్,సంబంధిత అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

# అలంపూర్ కు స్పెషల్ జ్యూడిసియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ మంజూరు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ న్యాయవాదులు సంపత్ కుమార్ ను కలిసి అల్లంపూర్ కు స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు మంజూరు చేసింది. నూతన జిల్లాలు ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణలోని అన్ని తాలూకా కోర్టులలో అదనపు కోర్టులు ఏర్పాటు చేయడం జరిగింది. అలంపూర్లో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేయక పోవడంతో తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన తర్వాత న్యాయశాఖ మంత్రి కూడా ఆయనే కావడంతో అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరు కలిసి ఏ ఐ సి సి కార్యదర్శి సంపత్ కుమార్ ను కలిసి అలంపూర్ లో కోర్టు ఏర్పాటు అయినప్పటి నుండి ఒకే కోర్ట్ తో న్యాయసేవలు అందించడం జరుగుతుందని , కేసుల సంఖ్య రోజు రోజు కు పెరుగుతుండం తో కక్షిదారులకు న్యాయసేవలు అందడం ఆలస్యం కావడం జరుగుతుందని వివరించ డం జరిగింది. అందుకు స్పందించిన సంపత్ కుమార్ తెలంగాణ న్యాయశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ద్రుష్టి కి తీసుకొని వెళ్లడం జరిగింది. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం అలంపూర్ తో కలిపి మొత్తం 13 జిల్లాలలో 20 చోట్ల స్పెషల్ జ్యూడిషయల్ మేజిస్ట్రేట్ అఫ్ సెకండ్ క్లాస్ కోర్టులను రెగ్యులర్ కోర్టులు గా మంజూరు చేస్తూ జి ఓ నెంబర్ ఎం ఎస్ 36 ను న్యాయ శాఖ కార్యదర్శి విడుదల చేసారు. సంపత్ కుమార్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకొని వెళ్లడంతో అలంపూర్ లో అదన పు కోర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం శాంతినగర్ లోని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను క్యాంప్ కార్యాలయంలో న్యాయవాదులు కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసారు.

# భూమి ఉన్న ప్రతి రైతు ఈ-ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోండి

మధిర మండలం - వ్యవసాయ శాఖ అధికారి కె సాయి దీక్షిత్....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఫార్మర్ రిజిస్ట్రీ ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు కావాల్సింది

1)మీ ఆధార్

2) భూ యాజమాన్య పాస్ పుస్తకము

3) ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని (ఏ ఈ ఓ)ను సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

5-5-2025 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది

# వడ్డెర సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం...

-వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ తేదీ ఖరారు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 4 (ప్రజా గొంతుక):



తేదీ 04/5/2025 ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం పరిధి బిసి భవన్లో జిల్లా అధ్యక్షులు వడ్డే గోపాల్ మరియు జిల్లా అధ్యక్షులు చల్లా గోవింద రాజులు అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజు ,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ద్యారంగుల బాలరాజు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శాంతల గోపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షులు పసుపుల రామస్వామి రావడం జరిగింది. ఇట్టి సమావేశంలో వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం పై జిల్లాలో ఉన్న 13 మండలాల ముఖ్య నాయకులతో చర్చించి విగ్రహా ఆవిష్కరణ తేదిని ఓబన్న వర్ధంతి రోజు ఆగస్టు లో ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం వడ్డెర రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా పెద్దదొడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వడ్డే నాగరాజు ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమి టీలోకి జిల్లా వైస్ చైర్మన్ గా సం పంగి నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు గా: జె నరసింహులు,జిల్లా కోశాధికారి : జాంతికొల్లు నర్సింహ, జిల్లా కార్యద ర్శులు : ఎర్ర మంజిల ఐడియా పరుషరామ్ మరియు జాంతికొల్లు రామకృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి - ఎర్రమంజిల రామకృష్ణ, జిల్లా సలహా దారులు :చిన్నఅంజనేయులు ,కార్మిక శాఖ అధ్యక్షులు-వి.రవీందర్ బాబు,జిల్లా మీడియ ఇంచార్జి - రామక్రిష్ణ జరిపె టి,గద్వాల నియోజక వర్గ అధ్యక్షులు : ఎర్రమంజలి సత్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, జిల్లా ఉపాధ్య క్షులు మక్కల రాములు,గద్వాల్ టౌన్ అధ్యక్షులు పరుశరాముడు, మల్దకల్ మండల అధ్యక్షులు నరేష్, వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు, గ్రామ కమిటీల మెంబర్స్ మరియు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేసంపత్, కుమార్,నుకలిసిన...

అలంపూర్,కోర్టున్యాయవాదులు.. ప్రజా గొంతుక ప్రతినిధి మే04జోగులాంబగద్వాల.

అలంపూర్ కు స్పెషల్ జ్యూడిసియల్,మేజిస్ట్రేట్ కోర్ట్ మంజూరుచేస్తూ తెలంగాణప్రభుత్వంశుక్రవారంఉత్తర్వులుమంజూరు చేసింది. నూతన జిల్లాలుఏర్పాటుఅయిన తర్వాతతెలంగాణలోని అన్నితాలూకాకోర్టులలో అదనపుకోర్టులుఏర్పాటు చేయడం జరిగింది. అలంపూర్లోఅప్పటిప్రభుత్వం ఏర్పాటు చేయక పోవడంతోతర్వాతకాంగ్రెస్,ప్రభుత్వంఅధికారంలోకిరావడంతోముఖ్యమంత్రిరేవంత్,రెడ్డిఅయిన తర్వాత న్యాయశాఖ మంత్రి కూడా ఆయననే కావడంతో అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడుసురేష్,కుమార్,ఆధ్వర్యంలోన్యాయవాదులందరు కలిసి ఏ ఐ సి సి కార్యదర్శి, అలంపూర్,మాజీఎమ్మెల్యే సంపత్ కుమార్ ను కలిసి అలంపూర్ లో కోర్టుఏర్పాటుఅయినప్పటి నుండి ఒకే కోర్ట్ తో న్యాయసేవలుఅందించడంజరుగుతుందని,కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండంతోకక్షిదారులకు న్యాయసేవలు అందడంఆలస్యంకావడం జరుగుతుందని వివరించడం జరిగింది. అందుకు స్పందించిన సంపత్,కుమార్,తెలంగాణ న్యాయశాఖమంత్రి రేవంత్,రెడ్డిదృష్టికితీసుకొని వెళ్లడం జరిగింది. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం అలంపూర్ తో కలిపి మొత్తం (13) జిల్లాలలో (20) చోట్ల స్పెషల్ జ్యూడిషయల్ మేజిస్ట్రేట్ అఫ్ సెకండ్ క్లాస్ కోర్టులను రెగ్యులర్ కోర్టులు గా మంజూరు చేస్తూ జి ఓ నెంబర్ ఎం ఎస్ 36 ను న్యాయశాఖ కార్యదర్శివిడుదలచేసారు. సంపత్ కుమార్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడంతో అలంపూర్ లో అదనపు కోర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం శాంతినగర్,లోనిఅలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను క్యాంప్ కార్యాలయంలో న్యాయవాదులు కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలుతెలియజేసారు.



# అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 4:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పాంబండ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల ధరించడం అనంతరం తన సొంత డబ్బులతో డప్పుల పంపిణి చేసిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ హరికృష్ణ, వివిధ గ్రామాల తాజా సర్పంచులు, శివుడు, నరేందర్, అంబేద్కర్ యూత్ మండల అధ్యక్షుడు మరియు గ్రామ అధ్యక్షులు సభ్యులు అంబేద్కర్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 04:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి రిబ్బన్ కటింగ్ మరియు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాక్స్ సీఈఓ మధు యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సత్యం, సత్యనారాయణ, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# నేడే బండారి గంగాధర్ జన్మదిన వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 04:



మెదక్ జిల్లా. నర్సాపూర్ వెల్కమ్ బోర్డు నుండి పెద్ద ఎత్తున శివంపేట మండలం,పిల్లుట్ల వరకు బైకు ర్యాలీ నిర్వహించడం అలాగే పిల్లుట్ల గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం మరియు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి హాజరై మీయొక్క సహాయ సహకారాలు అందించగలరని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాను. ఇట్లు హిందూ బిసి మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి బిసి నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. పెద్ద సంఖ్యలో తన అభిమానులు హాజరై జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయాలని కోరుకుంటున్నా సభ్యులు.

# జ్యూరీ అవార్డు బెస్ట్ సోషల్ అవేర్నెస్ నిర్మాతగా
## తిరందాసు ధనుంజయ ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




1 మే 25 రోజున మన దేశ రాజధాని ఢిల్లీలోని మినీ బాక్సాఫీస్ వారి ఆధ్వర్యంలో 25 వ దాదా సాహెబ్ పక్కే అవార్డు ఫెస్టివల్" సందర్భంగా మేము నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ చిత్రం కు,బెస్ట్ డైరెక్టర్ అవార్డు మరియు" ది అవార్డు 1996 అను లఘు చిత్రానికి జూరీ అవార్డు బెస్ట్ సోషల్ అవేర్నెస్ " నిర్మాత గా తిరందాస్ ధనుంజయ ఉమా భవాని ఎంటర్ప్రైజెస్ కు రాంభూల్ సంస్థ డైరెక్టర్ 3-5-25 శనివారం రోజున మాకు ఢిల్లీలో ని వారి ఆఫీస్ లో అందజేశారు.



# పిచ్చికుక్కల దాడిలో
# పాడి ఆవు మృతి

## శోకసంద్రంలో బాధిత రైతు కుటుంబం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో కురాం వెంకటయ్య పాడి ఆవు మూడు రోజుల క్రితం పిచ్చి కుక్కల దాడిలో గాయపడింది గాయపడిన ఆవుకు చికిత్స అందిస్తుండగా ఆదివారం రోజు సాయంత్రం మృతి చెందింది పాడిపశువును చూసి బాధిత రైతు కన్నీరు మున్నీరయ్యాడు .సుమారు లక్ష రూపాయల నష్టం జరిగినట్టు వాపోయాడు. రైతు కుటుంబానికి ఆర్థికంగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# దశల వారీగా
# సమస్యలను పరిష్కారం

## : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 04 (ప్రజాగొంతుక) : సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదివారం రాజీవ్ గృహకల్పలో పాదయాత్ర నిర్వహించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను స్థానికప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా కార్పొరేటర్ నేరుగా మార్నింగ్ వాక్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు. రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతల్లో విస్తృతంగా పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గోపిచెరువులో ప్రధాన నాలా పనులు మధ్యలో నిలిపివేసిన కారణంగా కార్పొరేటర్ సందర్శించి హైడ్రా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నాలా పనులను త్వరితగతిన పూర్తిచేయమని, గోపిచెరువులో ఉన్న మురికి నీటిని తొలిగించమని ఆదేశించారు. తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిల్వకుండ ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని, దోమల బారి నుండి ఉపశమనవుతుందని, శాశ్వతంగా సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఎఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, బసవయ్య, కుటుంబరావు, యోగేశ్వర్రావు, షఫీ, నర్సింలు, సారయ్య గౌడ్, మహేందర్, కుమార్, కొండల్ రెడ్డి, రవీందర్, మల్లికార్జున, శివ, గోపాల్, నారాయణ, కమలాకర్, బాబ్జి, శాంతరావు, రాములు, మహిళలు సుజాత, కుమారి, సుధారాణి, లక్ష్మి, జయ, జయలక్ష్మి, సునీత, ఛాయదేవి, సౌజన్య, సత్యవతి, గౌసియా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీకి క్షీరాభిషేఖం



శేరిలింగంపల్లి ప్రతినిధి మే 04 (ప్రజాగొంతుక) : జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్, మసీద్ బండ పార్టీ కార్యాలయం వద్ద నరేంద్ర మోదీ చిత్రపటానికి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి రవికుమార్ యాదవ్ పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేరిలింగంపల్లి బిజెపి నాయకులు ఎల్లేష్, మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్. రాధా కృష్ణ యాదవ్, సోమయ్య యాదవ్, శ్రీనివాస్, అరవింద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల సుందరీకరణ పనులను
# పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 04 (ప్రజాగొంతుక) : చెరువుల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట చెరువుల సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ది లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న చెరువుల సుందరీకరణ పనులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్ వంటి పనులను చేపడుతామన్నారు. చెరువులు కబ్జాలకు గురికాకుండా సంరక్షిస్తామన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనియమని అన్నారు. సమాజ హితం కోసం ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను
# అభినందించిన ఖమ్మం ఎంపీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం ఎంపీ గౌరవ శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంపీ కి వివరించారు. ఎంపీ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని కొనియాడారు.నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాస్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సృజన జాతీయ
# ముగింపు నృత్యోత్సవాలు



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 04 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో అంజనా చౌదరి ఆధ్వర్యంలో సృజన జాతీయ నృత్యోత్సవాలు ముగింపు ఉత్సవంలో శ్రీ రాందాస్ గ్రూప్ చత్తీస్గర్డ్ ఫోక్ డాన్స్, శ్రీకాంత్ గ్రూప్ అస్సామీ డాన్స్, తి డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం కూచిపూడి, రాధా బృందం లంబాడా డాన్స్, ఒడిసి, కథక్, భరతనాట్యం మొదలైన శాస్త్రీయ నృత్యాలలో కళాకారులూ ప్రదర్శనలు ప్రదర్శించారు. డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి ఐ ఎఫ్ ఎస్ విసెచైర్మన్ ఎం డి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ డాక్టర్ ప్రసన్న రాణి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-దాదా'
# హైబ్రిడ్ మొక్కజొన్న రైతు క్షేత్రప్రదర్శన



ప్రజాగొంతుక న్యూస్/మంచిర్యాల:మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రములోని గుడిరేవు గ్రామంలో లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-దాదా' హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత్రప్రదర్శన గ్రామానికి చెందిన రైతు గాండ్ల రాజయ్య వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు.లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి, రైతులకు అందచేసినటువంటి లక్ష్మీ-దాదా అనే సంకరజాతి మొక్కజొన్న విత్తనాణ్ణి రైతు తన 3 ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది.ఈ మొక్కజొన్న విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీ-దాదా విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ రకంలో ప్రతీ మొక్కజొన్న కండెకి 16 నుండి 18 వరుసలు కలిగిఉండి,అధిక బరువుతో కూడిన మంచి ముదురు నారింజ రంగు గింజలు,అధిక రోగనిరోధక శక్తి వుండడం వలన రైతులకు పురుగుమందు పిచికారీ ఖర్చు చాలా తక్కువ తద్వార అధిక దిగుబడి మంచి మార్కెట్ ధర ఇలాంటివిశిష్ట లక్షణాలను వివరించారు.ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో శ్రీ రాజరాజేశ్వర ట్రేడర్స్ యజమాని నగేష్ మంచిర్యాల,లక్షెట్టిపేట మరియు జన్నారం మార్కెట్లకు చెందిన విత్తన డీలర్లు,చుట్టు పక్కల 3 గ్రామాల నుండి 150 మందికి పైగా రైతులు హాజరుకావడం జరిగింది.



# నూతన వధూవరులను
# ఆశీర్వదించిన నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,తమ్మడపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, జిల్లాసందీప్ ,బచ్చన్నపేట మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ .షరీఫ్,కోడువటూరుదేవస్థానం డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి ,మ్యకల రమేష్, గోల్కొండ నాగరాజ్, దొమ్మాట మల్లేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను
# ఆశీర్వదించిన నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మట్టి శ్రీనివాస్ ,మండలఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు ,ఇస్మాల్,కాంగ్రెస్ నాయకులు దొమ్మట మల్లేష్, మ్యకల రమేష్ ,గోలకొండ నాగరాజు, దొమ్మాట చందు ,తదితరులు పాల్గొన్నారు